# దేవుని ఉగ్రత

**పాఠ్యోద్దేశం :** ఇశ్రాయేలుపై కుమ్మరించిన తన ఉగ్రతద్వారా దేవుడు తన మహిమ గల నామమును ఎట్లు బయలుపరచుకొనెనో చూపుట.

## ఉపోద్ఘాతము

క్రీస్తుకు పూర్వము ఐదవ శతాబ్దములో యూదావారు బబులోను దేశములో చెరయందుండిరి. మహిమాన్వితమైన ఇశ్రాయేలీయుల జనాంగమంతటిలో మిగిలినట్టి శేషము యావత్తు వారే. ఇశ్రాయేలీయులు ఎందుకు పడిపోయిరో ఈ పాఠములో ముందుగా విశ్లేషించుదము (analyze). రెండవదిగా, యూదాను దేవుడు డెబ్బది ఏండ్లు చెరలో ఎందుకు బంధించెనో మనము ఆలోచించుదము. చివరిగా, దేవుడు వారిని యెరూషలేమునకు ఎందుకు తిరిగి తీసుకొనివచ్చెనో, దేవాలయమును ఎందుకు తిరిగి కట్టించెనో మనము అర్థము చేసుకొందము.

## పాఠము

కొన్ని వందల సంవత్సరముల తరువాత సంభవించు ఇశ్రాయేలు పతనమును గూర్చిన **ప్రవచన గీతము** (prophetic song)ను వ్రాయుమని దేవుడు మోషేకు ఆజ్ఞాపించియుండెను (ద్వితీయోపదేశకాండము 32 అధ్యాయము). ఇశ్రాయేలీయుల గతిని గూర్చి అతడు వారికి చెప్పియుండెను. అయితే, తమ స్వకీయ పతనమునకు కారకులు ఇశ్రాయేలీయులే. మోషే కీర్తననుండి ఎత్తి వ్రాయబడిన ఈ క్రింది వాక్యములో ఇశ్రాయేలీయుల అవిశ్వాసమును బట్టి వారికి తన ముఖమును మరుగు పరచుకొను సమయమును గూర్చి దేవుడు మాట్లాడెను.

> *ఆయన ఇట్లనెను--నేను వారికి విముఖుడనై వారి కడపటిస్థితి యేమగునో చూచెదను. వారు మూర్ఖచిత్తము గలవారు విశ్వాసములేని పిల్లలు.* *ద్వితీ. 32:20*

చెరపట్టబడి బబులోనుకు కొనిపోబడిన వారిలో ఒకడై యుండిన యెహెజ్కేలు ద్వారా యెరూషలేము సమస్యను దేవుడు విశ్లేషించియుండెను (యెహెజ్కేలు 16). దేవుని కృపవలన సాధ్యపడియుండిన "హీనపుట్టుకనుండి ఉచ్ఛదశకు" (rags to riches) (మురికి గుడ్డల నుండి భాగ్యమునకు అని కూడ చెప్పుకొనవచ్చును.), అను ఇశ్రాయేలీయుల కథను అతడు చెప్పి యుండెను. కాని, వారు మహిమగల వారైనప్పుడు దేవునిని అగౌరవపరచి ఇతరులయందు లక్ష్య ముంచిరి. వారు చేసిన నేరమును దేవుడు ఈ క్రింది లేఖనాలలో చూపుచున్నాడు.

> *మరియు నీ వస్త్రములలో కొన్ని తీసి, చిత్రముగా అలంకరింపబడిన ఉన్నత స్థలములను ఏర్పరచి, వాటిమీద పండుకొని వ్యభిచారము చేసితివి అట్టి కార్యములు ఎంతమాత్రమును జరుగకూడనివి, అట్టివియునిక జరగవు.* *యెహెజ్కేలు 16:16*

> *మరియు నీవు నాకు కనిన కుమారులను కుమార్తెలను ఆ బొమ్మలు మ్రింగి వేయు నట్లు వాటి పేరట వారిని వధించితివి, నీ జారత్వము చాలకపోయెననియు నా పిల్లలను వధించి వాటికి ప్రతిష్ఠించి యప్పగించితివి.* *యెహెజ్కేలు 16:20,21*

ఇశ్రాయేలీయులు ఉన్నత గుణలక్షణముల (high traits of character)ను అభివృద్ధి చేసుకొనియుండిన యెడల వారు దేవునికి మహిమ నిచ్చియుందురు. ఇశ్రాయేలు జనాంగములో దేవుని ఉద్దేశ్యములు నెరవేరియుండెడివి (యిర్మీయా 9:23-25). ఆకలితోను, వసతిలేమితోను వారుండి ఇతరులను అధిగమించ (excell) వలెనను తమకోరిక కొరకైన సంతృప్తిని కనుగొన నిరీక్షించలేరని దేవునికి తెలియును. కావున, దేవుడు వారిని ఐగుప్తు దాస్యములోనుండి పిలిచి, వారి ప్రాథమిక అవసరతలు తీర్చియుండెను (యెషయా. 5:1-7). ఆయన వారికి తన జీవ మార్గమును కూడ బోధించెను. అయితే, ఉన్నత గుణలక్షణములతో నిండిన శీలమును అభివృద్ధి చేసుకొనుటకు బదులు **వారు గర్విష్టులైరి** (యిర్మీయా 17:5). దేవుడు నిషేధించియున్న అన్యజనులతో సాంగత్యము చేసి వారి దేవతలను అంగీకరించిరి. దేవుడు వారి భత్యముల (portions)ను ఈయకుండినప్పుడు వారు విగ్రహములకే అధికముగా మహిమ నిచ్చిరి. ఏలయనగా, వారి ప్రాథమిక అవసరతలకు కావలసిన పదార్థములను తిరిగి కూడబెట్టుకొనుటకు విగ్రహములే మంచివి అనుపించునంతగా యూదా ఎంతో చెడిపోయెను. (యెహెజ్కేలు 16:46,51).

దేవుడు ఆశీర్వదించినప్పుడు తమ గృహనిర్వాహకత్వములో విఫలులైన అనేకుల వలె ఇశ్రాయేలీయులు కూడ తమ గృహ నిర్వాహకత్వములో విఫలులైరి. మనము ఉపయోగించు కొనుటకు దేవుడు అనుగ్రహించిన వాటి విషయములో మంచి గృహ నిర్వాహకులుగా నుండుటకు బదులు మనము కూడ తరచుగా వాటిపై యజమానుల వలె వ్యవహరించుచున్నాము (లూకా 16:10-12). ఇశ్రాయేలీయులు తమ ఉన్నత అవసరతలను కనుగొనునట్లు దేవుడు వారి ప్రాథమిక అవసరతలను తీర్చియుండెను. తమ ఉన్నత అవసరతల కొరకైన సంతృప్తిని వారు సాధించియుండిన యెడల నిశ్చయముగా వారు ఉన్నతమైన వ్యక్తులై యుండెడివారు. నిశ్చయముగా, దేవుని కుమారులు ఇట్టి జీవితస్థాయిని సాధింప వలసియున్నది. ఏలయనగా, దేవుడు మనలను తన మహిమలో పాలు పొందునట్లు సృజించెను.

ఇశ్రాయేలీయులు తమ అద్వితీయ శక్తి (విశిష్టమైన మూలశక్తి - unique potential) కొరకైన సంతృప్తిని వెదకుటలో విఫలులైనందున వారు దుర్మార్గులైరి. ఇతరులకు సహాయము చేయవలెనను లక్ష్యముల (transpersonal goals)ను అభి వృద్ధి పరచు కొనునట్లు వారిని హెచ్చరించుటకు ప్రవక్తయైన యెషయాను దేవుడు ఈ కాలములో ఉపయోగించుకొనెను.

*మిమ్మును కడుగుకొనుడి శుద్ధి చేసికొనుడి మీ దుష్క్రియలు నాకు కనబడకుండ వాటిని తొలగింపుడి. కీడుచేయుట మానుడి మేలు చేయ నేర్చుకొనుడి న్యాయము జాగ్రత్తగా విచారించుడి, హింసించబడు వానిని విడిపించుడి. తండ్రిలేనివానికి న్యాయము తీర్చుడి విధవరాలి పక్షముగా వాదించుడి.*

*యెషయా. 1:16, 17*

దేవుడు వారికి విముఖుడగుటకును వారిమీదికి బబులోను సైన్యములను రప్పించుటకును కారణము ఇశ్రాయేలు వారి పాపమే.

*మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు.*

*యెషయా. 59:2*

ఇప్పుడు మనము రెండవ విషయము (point)ను ఆలోచించుదము. **దేవుడు తన ప్రజలను ఎందుకు చెరలోనికి తీసుకొనిపోయెను?** దుర్మార్గులనందరిని తుడిచివేసి కొద్దిమందిగానున్న విశ్వాసులనెందుకు విడిచిపెట్టలేదు? ఈ ప్రశ్నలకు సమాధానమును వెదకుటకు ముందు మనము జ్ఞాపకము చేసుకొనవలసిన దేమనగా, దేవుడు ఇశ్రాయేలీయుల ఒక్కొక్కరితో ప్రత్యేకముగా కాక ఒక్క జనాంగముగానే వ్యవహరించు చుండెను. ఆ కాలమందు భూమి మీద వారే దేవుని రాజ్యమై యుండిరి. ఇతర జనాంగములకు తన యొక్క శక్తిని, మహిమను వీరి ద్వారా దేవుడు కనుపరచగోరియా జాతిని ఆయన అత్యధికముగా ఆశీర్వదించెను (1 రాజులు 8:60). **ఒక జనాంగముగా వారు విఫలమైనప్పుడు జనాంగముగానే వారు శిక్ష పొందవలసియుండిరి.** ఇశ్రాయేలీయు లకు ఇంకొక సందేశమున్నది. అయినను ఇతర జనాంగముల కొరకు కూడ దీనిలో సందేశమున్నది.

*ఆలాగు నీ చుట్టునున్న అన్యజనులలో నిన్ను చూచు వారందరి దృష్టికి పాడుగాను నిందాస్పదముగాను నేను నిన్ను చేయుదును. కావున నీ పోషణాధారము తీసివేసి, నీ మీదికి నేను మహాక్షామము రప్పించి, నీ వారు క్షయమగునట్లుగా వారిని క్షయపరచు మహాక్షామమును పంపించి, కోపముచేతను క్రోధము చేతను కఠినమైన గద్దింపులచేతను నేను నిన్ను శిక్షింపగా నీ చుట్టునున్న అన్యజనులకు నీవు నిందకును ఎగతాళికిని హెచ్చరికకును విస్మయమునకును ఆస్పదముగా ఉందువు యెహోవానగు నేనే ఆజ్ఞ ఇచ్చియున్నాను.* *యెహెజ్కేలు 5:14-16*

యెరూషలేము పూర్తిగా అగ్నిచేత కాల్చబడెను (యిర్మీయా 52:13,14). **యెరూషలేమును అణచివేయుటకు దేవుడు బబులోను రాజైన నెబుకద్నెజరును వినియోగించుకొనినందున** కొద్దిమంది పేదవారు మాత్రము యెరూషలేములో మిగిలి యుండిరి. యెరూషలేము ఇశ్రాయేలీయుల పన్నెండు గోత్రములకు బలమైన కోట (యిర్మీయా 39:1-10). పై లేఖనములలో దేవుడు చెప్పిన దంతయు సంభవించిన తరువాత యెరూషలేము విషయమైన నిరాశను గూర్చి విలాపవాక్యముల ఆరంభ వచనములలో యిర్మీయా ప్రలాపించియుండెను.

*జనభరితమైన పట్టణము ఎట్లు ఏకాకియై దుఃఖా క్రాంతమాయెను? అది విధవరాలి వంటిదాయెను. అన్యజనులలో ఘనతకెక్కినది సంస్థానములలో రాచకుమార్తెయైనది ఎట్లు పన్ను చెల్లించునదై పోయెను?* *విలాప. 1:1*

దేవుడు వారిని “యుక్తముగా క్రమపరచుట” కు వాగ్దానము చేసి యుండినను “పూర్తిగా నాశనము” చేయుటకు ఆయన వారికి వాగ్దానము చేసెను (యిర్మీయా 46:28). ఇశ్రాయేలీయు లకు తాను చేసిన వాగ్దానములను నిబంధనలను దేవుడు కొనసాగించుకొనునట్లు **ఒక శేషము** మిగిలియుండెను. ఈ శేషము ద్వారా దేవుడు అబ్రాహాము, మోషే, దావీదు మరియు మిగిలిన వారందరికి చేసిన వాగ్దానములను నెరవేర్చియుండెను (రోమా. 11:5). ఏ జనాంగములలోనికి ఈ శేషము కొనిపోబడునో ఆ జనాంగిములలో వీరు ఆయనను జ్ఞాపకము చేసుకొందురని దేవుడు యెహెజ్కేలుతో చెప్పెను (యెహెజ్కేలు 6:8-10). వారు డెబ్బది ఏండ్లు దాసత్వములో నుండి సిద్ధపడవలసియుండెను (యిర్మీయా 29:10).

**విశ్వాసుల కొరకు దేవుని ఆశీర్వాదములు దేవుని నీతిలో ఏలాగు ఒకభాగమో అలాగే ఆయన ఉగ్రత కూడా దేవుని నీతిలో ఒకభాగమై యున్నది.** యెరూషలేము మీదికి ఆయన కుమ్మరించిన ఉగ్రత త్వరగా మరువబడదు (యిర్మీయా 19:3; హబక్కూకు 1:5,6; యెహెజ్కేలు 38:23). యూదా పాపము మీద దేవుని ఉగ్రత చూపబడు టకు తెగులు (plague), కరవు (famine), ఖడ్గము (sword) అనునవి ఉపయోగింపబడినవి. అందరును చూచునట్లుగా అవి యెరూషలేము దిశగా పంప బడెను (యిర్మీయా 5). దేవుడు ఈక్రింది విధముగా నుండు ప్రశ్నలు అడిగెను.

*అట్టి కార్యములను బట్టి నేను దండింపకుందునా? అట్టి జనము మీద నా కోపము తీర్చుకొనకుందునా? ఇదే యెహోవా వాక్కు.* *యిర్మీయా 5:9*

చివరి విషయము (point)ను ఇప్పుడు మనము ఆలోచించుదము. **ఇశ్రాయేలీయులను దేవుడు యెరూషలేమునకు తిరిగి తీసుకొని వచ్చుటకు కారణమేమి?** తన నామమునకు మహిమనిచ్చు యొక జనాంగమును దేవుడు కోరుకొనెనను భావములో జవాబు కనుగొనబడును. అబ్రాహామునకు దేవుడు అనుగ్రహించిన వాగ్దానములతో ఈ జనాంగము ఆరంభమాయెనని మనము చూచి యుంటిమి (ఆది. 12:1-3). దేవుడు దానిని ఐగుప్తులో వృద్ధిపరచి, చివరిగా ఇశ్రాయేలీయులను పాలు తేనెలు ప్రవహించు దేశములోనికి రప్పించాడు. అరణ్యములో విగ్రహముల నారాధించు వారైన ఇశ్రాయేలీయుల మీద నుండి దేవుని ఉగ్రత మళ్ళుకొనునట్లు మోషే దేవుని ఒప్పించగలిగి యుండినను, తుదకు దేవుని ఉగ్రత చెరలో నున్న వారి మీదికే వచ్చి యుండెను. “తన ఘనమైన నామము నిమిత్తము తన జనులను దేవుడు విడనాడడు” అని సమూయేలు చెప్పుచున్నాడు (1 సమూ. 12:22). యెహెజ్కేలు మరియు యిర్మీయా అను ప్రవక్తలును అదే సందేశమును ప్రకటించిరి (యిర్మీయా 24:5-7; యెహెజ్కేలు 36:16-39).

> *కాబట్టి ఇశ్రాయేలీయులకు ఈ మాట ప్రకటన చేయుము ప్రభువగు యెహోవా సెలవిచ్చున దేమనగా ఇశ్రాయేలీయులారా, మీ నిమిత్తము కాదు గాని అన్యజనులలో మీ చేత దూషణ నొందిన నా పరిశుద్ధ నామము నిమిత్తము నేను చేయబోవు దానిని చేయుదును. యెహెజ్కేలు 36:22*

**ఇశ్రాయేలీయులను దేవుడు ఆశీర్వదించుటకు కారణము వారు దేవునికెంతో ప్రత్యేకమైనవారని కాదుగాని,** కేవలము ఆయన వారి ద్వారా భూలోక వంశములను ఆశీర్వదింపగోరినందుననే వారిని ఆశీర్వదించెనని ఇశ్రాయేలీయులు గ్రహింపవలసి యుండెను. అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధనను బట్టి వారు ఆశీర్వదింపబడిరి. అయితే, చరిత్రలో ఆ సమయమందు విశ్వాసులను కాపాడుటకు దేవుడు శక్తి వంతముగా పని (drastic move) చేసియుండెనని మనము జ్ఞాపకము చేసుకొన వలసియున్నది. దేవుని యందు విశ్వాసముగలవారు "క్షీణించిపోవుచున్న ప్రాణులు" (endangered species) కాబోవుచుండిరి. ఒక్క జనాంగము (యూదుల)ను పెంపొందింప (nurture) చేయుటకు దేవుడు తాత్కాలికముగా ఇతర జనాంగముల (అన్యులు)ను విడిచిపెట్టి యుండెను. అయినను ఇశ్రాయేలీయులలో ఆయన ఉన్నాడని జనాంగములన్నియు చూడవలెనని దేవుడు కోరెను. తన మహిమను కనుబరచుటకు ఆశీర్వాదములను కుమ్మరించిగాని లేదా అవసరమైనప్పుడు వారిపై తన ఉగ్రతను కుమ్మరించి తన శక్తిని చూపుటద్వారా గాని దేవుడు ఆ పనిచేసియుండెను. సర్వలోకము **కొరకైన దేవుని రాజ్యమును ప్రకటించు సాధనము తామేనని ఇశ్రాయేలీయులు గ్రహించి యుండవలసినది.** ఏది ఏమైనను, వారు మనకొరకు యేసుక్రీస్తును అనుగ్రహింపవలసిన వారైయుండిరి. కావున, యూదులను దేవుడు యెరూషలేమునకు తిరిగి తీసుకొని వచ్చినప్పుడు కేవలము తన చిత్తానుసారముగానే తన ఉద్దేశ్యములను నెరవేర్చుకొనుటకు క్రియ జరిగించియుండెను (రోమా. 9:11).

**దేవుని సంఘమయిన దేవుని ఇశ్రాయేలును** ఆయన ఇంకను ఆశీర్వదించునే యున్నాడు (గలతీ. 6:16). మన సత్క్రియలను మనుష్యులు చూచి పరలోకమందున్న దేవుని మహిమ పరచునట్లు మన వెలుగు ప్రకాశింప చేయవలెనని దేవుడు మనలను కోరుచున్నాడు (మత్తయి 5:16).

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఇశ్రాయేలీయులను గూర్చిన మోషే కీర్తనలోని సారాంశ మేమైయుండెను?
2. "హీనపుట్టుకనుండి ఉచ్ఛదశకు" అను యెహెజ్కేలు కథ ఎట్లు ముగిసెను?
3. భౌతిక దీవెనలతో దేవుడు తన ప్రజలను అత్యధికముగా ఆశీర్వదించినపుడు సంభవించు సాధారణ సమస్య ఏది?
4. ఇశ్రాయేలీయుల ప్రాథమిక అవసరతలను దేవుడు ఎందుకు తీర్చెను?
5. దేవుని రాజ్యమును, నీతిని క్రైస్తవులు మొదట వెదకినప్పుడు నేడు వారికి ఆహారము మరియు వసతి అనువాటిని అనుగ్రహింతునని దేవుడు ఎందుకు వాగ్దానము చేసెను (మత్తయి 6:33)?
6. ఉన్నత అవసరతల కొరకైన మన తృప్తి దేవుని విషయములో ఏమి సాధించును?
7. దేవుడు ఇశ్రాయేలీయులను ఎందుకు చెరగొనిపోయెనో గ్రహించుకొనుటకు మనము ముందుగా గ్రహింపవలసిన భావమేమి?
8. దేవుని నీతిలో దేవుని ఉగ్రతయును ఒక భాగమని చూపుము.
9. యెరూషలేము పైకి దిగిన నాశనమును వివరింపుము.
10. ఇశ్రాయేలీయులు చెరలోనున్నను, వారిని ప్రోత్సహించిన కొన్ని వాగ్దానములను వరుసగా వ్రాయుము.
11. ఇశ్రాయేలీయులను దేవుడు యెరూషలేమునకు ఎందుకు తిరిగి తీసుకొని వచ్చెను?
12. దేవుడు ఇశ్రాయేలీయులను ఎందుకు ఆశీర్వదించెనో వారు తెలిసికొనిన యెడల వారేమి చేసియుందురు?